

450 నిమ్మ చెట్లు నరికిన దుండగులు



నరికిన చెట్లను పరిశీలిస్తున్న రూరల్ పోలీసులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : మండల పరిధిలోని పోలి గ్రామానికి చెందిన మంజుల అనే మహిళా రైతుకు చెందిన 435 నిమ్మ చెట్లను సోమవారం రాత్రి దుండగులు నరికి వేయడంతో ఆమె మంగళవారం రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ 2015 సంవత్సరంలో తాను పట్టా భూమి కొనుగోలు చేశానని, నాటి నుండి నేటి వరకు ఆ భూమిలో వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. పోలి గ్రామానికి చెందిన పోలి చంద్రారెడ్డి తో తమకు భూ విషయంలో వివాదం ఉందని, ఆయన తప్పుడు ధృవపత్రాలు సృష్టించి భూమి తనదేనని అంటున్నట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలి చంద్రారెడ్డి, ఆయన కుమారులు రెండేళ్ల వయసున్న నిమ్మ చెట్లను నరికారని ఆరోపిస్తూ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంగళవారం రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సా..గుతున్న ఖరీఫ్!

- పదును కోసం ఎదురుచూపు
- కడపలో 11 శాతంలోనే విత్తనం
- అన్నమయ్యలో సాగు 15 శాతం

ఖరీఫ్ సీజన్ ఆశావహంగా ముందుకు సాగడం లేదు. జూన్ ప్రారంభంలో మంచి వర్షాలతో ఆశలు రేకెత్తించింది. అదే నెల నాలుగో వారం నుంచి వర్షపాతం మందగించడంతో సాగు ఆశించిన రీతిలో సాగలేదు. జిల్లా రైతాంగం మంచి పదును కోసం ఆకాశం వైపు ఆశతో నిరీక్షిస్తోంది. ప్రతిరోజూ సాయంత్రానికి ఆకాశం కారు మబ్బులతో ఆశలు రేకెత్తించడం, చివరి ఉస్సూరుమనిపించడం పరిపాటిగా మారింది. కడప జిల్లాలో 11.78 శాతం, అన్నమయ్యలో 15.10 శాతం విస్తీర్ణంలో విత్తనం పడింది. జులై నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో విత్తనం పడాల్సిన తరుణంలో మేఘం ఊరించి ఉస్సూరుమనిపిస్తుండడం రైతుల్లో ఆందోళన నెలకొంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి



ఉమ్మడి జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ నత్తనడకన సాగుతోంది. కడప జిల్లాలో1,85,716 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 1,61,612 ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగు చేయాలనేది ఉమ్మడి వ్యవసాయ శాఖల లక్ష్యం. కడప జిల్లాలో జూన్ మాసం నుంచి 21,978 ఎకరాల్లోనే విత్తనం పడింది. అన్నమయ్య జిల్లాలో 24,403 ఎకరాల్లోనే విత్తనం పడింది. ఈలెక్కన కడప జిల్లాలో 11.78 శాతం, అన్నమయ్య జిల్లాల్లో 15.10 శాతం విస్తీర్ణంలోనే విత్తనం పడింది. జిల్లాల్లో మిగిలిన పొలమంతా బీడుగా దర్శనమిస్తోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జిల్లాల రైతాంగం సాగుకు సన్నద్ధమైంది. పొలంలో విత్తనం విత్తడానికి అన్ని విధాలుగా సిద్ధమైన తరుణంలో మేఘం ముఖం చాటేయడం నిరుత్సాహాన్ని కలిగించింది. కడప జిల్లాలో ప్రధాన పంట వరి పంట 76,992 ఎకరాలకు గానూ 2,670 ఎకరాలు, వేరుశనగ పంట 14,748 ఎకరాల్లో సాగుకు గానూ 3047 ఎకరాలు, పత్తి 66, 902 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా, 7,773 ఎకరాలో మాత్రమే విత్తనం పడింది. అన్నమయ్య జిల్లాలో 1.61612 ఎకరాల్లో పంటల సాగు చేయడం వ్యవసాయశాఖ లక్ష్యం. ఖరీఫ్ సీజన్ మొదలు నుంచి నేటి వరకు 24,403 ఎకరాల్లోనే విత్తనం పడింది. ఈ లెక్కన జిల్లాలో 15.10 శాతం విస్తీర్ణంలోనే విత్తనం పడింది. జిల్లా ప్రధాన పంట వేరుశనగ. జిల్లాలో 1,05,844 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 19,283 ఎకరాల్లోనే విత్తనం పడింది. ఈలెక్కన 18.22 శాతం విస్తీర్ణంలో విత్తనం పండింది. మిగిలిన పొలమతా బీళ్లుగానే దర్శనమిస్తోంది.

జులైలో వర్షాభావం వెంటాడింది. 96.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 24 మిల్లీమీటర్ల వర్షపాతం లోటు కొనసాగుతోంది. ఫలితంగా కడప జిల్లాలో ఖరీఫ్ మందగమనంలో సాగుతోంది. కడప జిల్లాలో 36 మండలాలు ఉన్నాయి. ఇందులో ఒక నెలలో కురవాల్సిన వర్షపాతాన్ని, రెండు, మూడు రోజుల్లో కురవడం తరువాత ముఖం చాటేయడంతో దుక్కులు చదును చేసుకోవడానికి సరిపోతోంది. విత్తనం వేయడానికి మరో పదునుపాటు కోసం నిరీక్షించాల్సి వస్తోంది. ఫలితంగా పంటల సాగు నత్తకనడకన సాగుతోంది. అన్నమయ్య జిల్లాలో 30 మం డలాలున్నాయి. ఇందులో తొమ్మిది మండ లాలు సర్‌ప్లస్ వర్షపాతం కలిగి ఉండడం, 11 మండలాలు సాధారణ వర్షపాతాన్ని కలిగి ఉండడం, 10 మండలాల్లో లోటు వర్షపాతం కొనసాగుతోంది. రైల్వే కోడూరు, మదనపల్లి ప్రాంతాలు మినహా యిస్తే మిగిలిన మండలాలన్నీ మెట్ట ప్రాంతాలు కావడంతో వేరుశనగ సాగుకు అనుకూల వాతా వరణం ఏర్పడింది. వేరుశనగ సాగు ఆశాజనకంగా సాగు కావడం గమనార్హం. అన్నమయ్య జిల్లా భిన్నమైన బౌగోళిక వాతావరణ పరిస్థితులను కలిగిన నేపథ్యంలో వేరుశనగ ఆశావహంగా సాగినట్లు తెలుస్తోంది. ఖరీఫ్ సీజన్‌లో కురిసిన అరకొర వర్షానికి వేరుశనగ సాగుకు అనుకూలించడంతో అంతంత మాత్రమే పంటల సాగు విస్తీర్ణం కనిపిస్తోందని చెప్పవచ్చు.

కదిరి ప్రభాకర్‌కు న్యాయం చేయకపోతే

రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం

- ముందు బాధితుడికి ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చి భరోసానివ్వండి
- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప



బాధితుడిని పరామర్శిస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు నల్లప్ప, ఆనందబాబు

ప్రజాశక్తి-కడప అర్బన్

సలసల కాగే నూనెను దళితుడి ఒంటిపై పోసి రాష్ట్రాన్నే ఉలిక్కిపడేలా చేసిన అంటరానితనం కడప జిల్లాలోని ఒంటిమిట్ట మండలం, పెన్న పేరూరు గ్రామంలో చోటుచేసు కుందని, రాష్ట్ర వ్యాప్త నిరసనలు జరుగుతున్నా, చలనం లేని వారుగా అధికారులు ఉంటు న్నారని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ. నల్లప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. డి. ఆనందబాబు పేర్కొన్నారు. మంగళ వారం కెవిపిఎస్ రాష్ట్ర ప్రతినిధి బృందం కడప జిల్లా కేంద్రంలో ఉన్న రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కదిరి ప్రభాకర్‌ను పరామర్శించి, ప్రభాకర్ భార్య జయమ్మ, కుమారుడు సునీల్, బంధువు పాలయ్యను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో పాశవికమైన ఘటన జరిగి 5 రోజులైనా బాధితులకు ఎఫ్ఐఆర్ చేతికిచ్చి, నింది తున్ని అరెస్టు చేస్తాం, మీకు అండగా ఉంటామని చెప్పడంలో విఫలమ య్యారన్నారు. సిఐను ఎఫ్ఐఆర్ కాపీ అడిగితే బాధితున్ని వచ్చి తీసుకుని పొమ్మనడం దుర్మార్గమన్నారు. ప్రభాకర్‌పై నూనె పోసిన వెంకట సుబ్బారెడ్డిని మాత్రమే అరెస్ట్ చేస్తే సరిపోదని, నూనె పోయడానికి ముందే దళితుడైన కదిరి ప్రభాకర్‌ను కులం పేరుతో దూషించి, కట్టెతో కొట్టి, స్పృహ తప్పి పడిపోయేలాగా చేసి ఆ తర్వాత సలసల కాగే నూనెను పోస్తుండగా చూస్తూ ప్రోత్సహించిన కుటుంబ సభ్యులపై కూడా కేసు నమోదు చేయా లన్నారు. ఎందుకిలా చేస్తున్నారని అడిగిన ప్రభాకర్ భార్య జయమ్మ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరును కేసులో నమోదు చేయాలన్నారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులు వీధి అరు గుపై కూడా కూర్చోవడానికి వీల్లేదు అంటూ హత్యాయత్నం చేసే స్థితికి దిగజారుతుంటే, వాటిని రూపు మాప కుండా పాలకులు, అధికారులు చోద్యం చూస్తున్నారా ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ ఐఆర్‌లో వివక్షత, హత్యాయత్నం, అత్యా చారం కేసులు నమోదు చేసి, బాధితుడైన కదిరి ప్రభాకర్ కుటుంబానికి రక్షణ కల్పించడంతోపాటు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న వీధి అరుగుపై ప్రభుత్వమే బాధ్యత తీసుకుని దళితులను కూర్చో బెట్టాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులందరిని కూడా కట్టి వివక్షత నిర్మూలించేలా ప్రతిఘటన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కెవిపిఎస్ ప్రతినిధి బృందంలో కెవిపిఎస్ కడప జిల్లా నాయకులు రాజేంద్ర, నంద్యాల జిల్లా నాయకులు కె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతు పొలంలో డ్రిప్ పైపులు ధ్వంసం



తొలగించిన డ్రిప్పు పైపులను చూపిస్తున్న బాధిత రైతులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ పొలం 357, 358, 359 సర్వే నెంబర్‌లోని బసనబోయిన సుబ్బయ్య, యానాదమ్మకు చెందిన సాగు భూమిలో అక్రమార్కులు జెసిబితో చదును చేసి డ్రిప్ పైపులను ధ్వంసం చేశారు. బాధి తులు మంగళవారం తహశీల్దార్ ఇంబునాధన్‌ను ఆశ్రయించి అక్రమార్కులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా తమ భూమికి వెనక వైపున ఉన్న స్థలంలో రోడ్డు వివాదం కొనసాగుతూ ఉందని తెలిపారు. భూమిని అక్రమంగా ఆక్రమించుకునే క్రమంలో భాగంగా అదే గ్రామా నికి చెందిన వెంకటసుబ్బమ్మ ఆమె అనుచరులుతో కలిసి గత ఏడాది పోలీసు లతో నిర్బంధించి అక్రమంగా రోడ్డు నిర్మాణం చేసుకున్నట్లు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు కూడా ధ్వంసం చేశారని, గతంలో ఈ ఘటనపై డిఎస్‌పి చైతన్యకు ఫిర్యాదు చేయగా వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశారన్నారు. ఆ కేసు కోర్టులో ఉండగానే తమపై దౌర్జన్యం చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసు కోర్టులో ఉన్నందున తాము జోక్యం చేసుకోబోమని పోలీసు అధికారులు తెలుపగా ప్రత్యర్థుల తప్పుడు సమాచారంతో రెవెన్యూ అధి కారులు తమ భూమిలో కొలతలు వేసి భూమి రూపురేఖలను మార్చేందుకు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. తీర్పు వెలువడే వరకు సర్వే చేయవద్దని సర్వేయర్ వెంకటసుబ్బయ్యను అభ్యర్థిస్తే అక్రమార్కులకు కొమ్ముకాస్తూ తానే సుప్రీంనని, సర్వే చేసి తీరుతామని మొండిగా వ్యవహరిస్తున్నట్లు బాధితులు ఆవే దన చెందారు. భూ వివాదంపై తహశీల్దార్ ఇంబునాధన్‌ను వివరణ కోరగా వివాదాన్ని పరిశీలించి నిబంధనల మేరకు నడుచుకుంటామని తెలియజేశారు.

జిల్లాలో నీటి ఎద్దడిని నివారించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి గ్రామీణ నీటి సరఫరా, మున్సి పల్ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ, ఎఇలు, డిఇలు, మున్సిపల్ అధికారులతో జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా, పట్టణ నీటి సరఫరా పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ ప్రసన్నకుమార్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఏ విధంగా నీటి సరఫరా చేస్తున్నారు, నీటి సరఫరా కోసం ఎన్ని ట్రిప్‌ల టాంకర్లను వాడుతున్నారు, తదితర అంశాలను కలెక్టర్‌కు వివరిం చారు. రాయచోటి, రాజంపేట మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రాంతాలలో ఏవిధంగా నీటి సరఫరా జరుగుతోంది అన్న అంశాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, జల జీవన్ మిషన్, ఎంపీ ల్యాడ్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నీటి సరఫరాపై ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, రాయచోటి మునిసిపల్ కమిషనర్ వాసు, గ్రామీణ నీటి సరఫరా శాఖకు సంబంధించిన ఎఇలు, డిఇలు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

స్థానిక డిమాండ్‌ను బట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ చామకూరి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టం జిల్లా స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో మండలాలలో పర్యటించి నిరుద్యోగ యువతను గుర్తించాలన్నారు. ప్రతి మండలంలో స్థానికతను బట్టి యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువతకు ఉన్న స్కిల్స్ కాకుండా ఇంకా అదనంగా స్కిల్స్ నేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిని ఉద్యోగులుగా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి సెక్టార్‌లో స్థానిక అవసరాన్ని బట్టి జాబ్స్ కల్పించాలని, అవసరమైతే ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు మన పిల్లలు వెళ్లడానికి వీలైనంత జాబ్స్ ఏమున్నాయో చూడాలన్నారు. కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, అగ్రికల్చర్ జెడి చంద్ర నాయక్, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిళ్లై, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

జిల్లాలో వినాయక చవితికి, దసరాకు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో విగ్రహాలను తయారు చేయకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన, ఆర్‌డిఒలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఒలతో పర్యావరణ పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, వినాయక చవితి, దుర్గ పూజ పండుగల సమయంలో విగ్రహాలను తయారు చేయడం, నిమజ్జనం కోసం, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మార్గదర్శకాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు తక్కువగా ఉన్నాయని, కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. రాయచోటి, మదనపల్లి, రాజంపేట, బి.కొత్తకోట, మున్సిపాల్టీలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు తయారు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అధిక మొత్తంలో జరిమానాలు విధించాలని కమిషనర్లకు, ఆర్‌డిఒలకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో విగ్రహాలు తయారు చేస్తున్న వారిపై సంబంధిత చట్టాలను ఉపయోగించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో విగ్రహాల తయారీ నియంత్రణకు ఎస్ఒపిని తయారు చేయాలని పేర్కొన్నారు. వినాయక చవితికి, దసరాకు విగ్రహాలను మట్టితోనే తయారు చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను మాత్రమే ప్రజలందరూ వినియోగించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, రాజంపేట ఆర్‌డిఒ మోహన్‌రావు, రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు, రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, డిపిఒ ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసుస్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న టిడిపి శ్రేణులు

తంబళ్లపల్లెలో ఉద్రిక్తత

ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండల కేంద్రంలో మంగళవారం టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఇంటిని చుట్టుముట్టారు. ఇంతలో పోలీసులు అడ్డుకున్నారు. పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఎమ్మెల్యే గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. సాయంత్రం వరకు బైఠాయించారు. ములకలచెరువు సిఐ మధు, ఎస్ఐ శివ కుమార్ ఎంత సర్దిచెప్పినా వినలేదు. విషయాన్ని మదనపల్లి డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. డిఎస్‌పి సంఘటన స్థలానికి చేరుకొని టిడిపి నాయకులు సర్దిచెప్పినా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని విరమించి వెళ్లిపోయారు. పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

నేడు మదనపల్లెకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి రాక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి బుధవారం మదనపల్లెలో పర్యటించనున్నారు. స్థానిక నక్కలదిన్నెతండా సమీపంలో నెలకొల్పిన సత్సంగ్ ఫౌండేషన్‌లో వివిధ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొనున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మంత్రి రాకకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సత్సంగ్ నిర్వాహకులు ముంతాజ్ ఆలీని కలిసి మాట్లాడారు. పోలీసులతో సమావేశమై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, సిఐలు వల్లిబాషా, యువరాజు, శేఖర్ సంఘటన మంత్రి పర్యటించే పరిసరాలు, హెలిపాడ్ తదితర ప్రాంతాలను పరిశీలించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు.

సింహవాహనంపై సౌమ్యనాథుడు

ప్రజాశక్తి-నందలూరు

శ్రీసౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవరోజు మంగళవారం సింహవాహనంపై శ్రీ సౌమ్యనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథ స్వామి మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి శ్రీ సౌమ్యనాథ స్వామి మృగరాజైన సింహవాహనంపై మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా నలుమూలలు నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని గోవింద నామస్మరణలతో ఊరేగింపు వెంట కదిలి వచ్చారు. శ్రీసౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యెద్దల సుబ్బరాయుడు, సమ్మెట శివప్రసాద్, యెద్దల విజయసాగర్, గంటా వాసుదేవయ్య, పల్లె సుబ్రహ్మణ్యం, జంగంశెట్టి సుబ్బయ్య, చక్రాల రామసుబ్బన్న, మోడపోతుల రాము పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో నేడు : బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ రోజు బుధవారం ఉదయం పల్లకి సేవ, తిరు మంజనం, రాత్రి హనుమంత వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు.



సింహవాహనంపై సౌమ్యనాథస్వామి

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 40వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కుటుంబాలకు పట్టుకొమ్మలని అభివర్ణించారు. మంచి చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, ఉన్నత శిఖరాలను అధిరోహించి, మంచి ఉద్యోగాలలో స్థిరపడగలరని తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తామన్నారు. కళాశాలకు ఏమైనా అవసరమైతే తన దృష్టికి తెస్తే వెంటే ఏర్పాటు చేయిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, వృక్తత్వ పోటీలలో గెలుపొందిన వారికి మెమోంటో, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పొడిగింపు : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ జిఒ 82ను జారీ చేసిందని కలెక్టర్ చామకూరి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ.2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని తెలిపారు. ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లయినా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఇహెచ్ఎస్) తరహాలో వైద్య సేవలు పొందవచ్చన్నారు. వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఒపి సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా హెడ్ ఆఫ్ అకౌంట్: 8342-00-120-01-03-001-001, డిడిఒ కోడ్: 2703-0802-003. పద్దుకు రూ .1250లు చెల్లించి 2025 మార్చి 31 వరకు పొందవచ్చునని తెలిపారు. ఒరిజనల్ చలానా, అక్రిడిటేషన్ జిరాక్సు, హెల్త్ స్కీమ్ దరఖాస్తు, కుటుంబ సభ్యుల ఫొటోలు, ఆధార్ కార్డుల కాపీలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో పనివేళల్లో అందజేయాలని పేర్కొన్నారు.

'ఆర్‌ఎంపిలపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్‌ఎంపిలపైన చర్యలు తీసుకోవాలని గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు నాగేంద్రనాయక్ చౌహాన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, జిల్లా వైద్యాధికారి కొండయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర నాయక్ చౌహాన్ మట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పుట్ట గొడుగుల్ల పుట్టకొచ్చిన ఆర్‌ఎంపి వైద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కనీస అర్హత లేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కొన్ని వందల ఆర్‌ఎంపి కేంద్రాలున్నాయని పేర్కొన్నారు. 10 తరగతి, ఇంటర్ చదివిన వారు, ఆస్పత్రుల్లో ప్రాక్టీసు చేసిన వారు ఆర్‌ఎం కేంద్రాలను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. రోజురోజుకూ ఎంతో మంది ప్రజలు సరైన వైద్యం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నిర్లక్ష్యంగా, పట్టి పట్టనట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా పర్యటించి ఆర్‌ఎంపి కేంద్రాలను సీజ్ చేయాలని డిమాండు చేశారు. జిల్లాఃలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. వర్షాకాలం మొదలవుతున్న సందర్భంగా పల్లెల్లో, గ్రామాల్లో ప్రజలకు దోమల నుంచి రక్షణకు దోమ తెరలు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో దోమల నుంచి రక్షణకు దోమ నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. సరైన వైద్యం అందించని ఆర్‌ఎంపి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాయలసీమ ఇన్‌ఛార్జి పోలూరి రమేష్, జిల్లా అధ్యక్షులు పూజారి నాగన్న, జిల్లా కార్యదర్శి నాగార్జున, సుండుపల్లి మండల అధ్యక్షులు ప్రసాద్ నాయక్, మండల కార్యదర్శి రాజశేఖర్ నాయక్ పాల్గొన్నారు.



డిఎంహెచ్ఒ కొండయ్యకు వినతిపత్రం ఇస్తున్న ఫెడరేషన్ నాయకులు



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఐసిడిఎస్ పీడీ శశికళ

అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ పీడీ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలోని సుండుపల్లి గ్రామం ఈడిగపల్లె అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఐసిడిఎస్ పీడీ శశికళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సంబంధించిన రికార్డులను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించి విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అంగన్వాడీ కార్యకర్త, ఆయాలకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సాయి తేజస్విని, పిల్లలు పాల్గొన్నారు.

నర్సరీ యజమానులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

నాసిరకం నారు వల్ల నష్టపోయిన బొప్పాయి సాగు కౌలు రైతులకు ఎకరానికి రెండు లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని నారు అమ్మిన నర్సరీ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆంధ్రప్రదేశ్ రైతుల సంఘం ఆధ్వర్యంలో కలికిరి, వాయల్పాడు, గుర్రంకొండ తదితర మండలాల్లోని గ్రామాలను జమలయ్యతో పాటు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.యల్ నరసింహులు, కార్మిక సంఘం నాయకులు సాంబశివ, నరసింహులు, స్థానిక బొప్పాయి సాగు రైతులు కె.రామకృష్ణ, యం.గంగిరెడ్డి, గంగ రాజు, వేణుగోపాల్, డ్రైవ్ రమణ, రామ్మూర్తి తదితరులు కలిసి నాసిరకం నారు వల్ల నష్టపోయిన బొప్పాయి తోటను పరిశీలించి, రైతుల ను పరామర్శించారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరేంద్రనాథ్

మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయు) మండల కమిటీ సమావేశం మంగళవారం నాడు స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు సయ్యద్ సర్దార్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి.నరేంద్రనాథ్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల త్వరగా చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలన్నారు. 30శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టినటువంటి పిఆర్సి, డిఎ బకాయిలను సార్వత్రికంగా త్వరగా చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మనుగడకు గొడ్డలిపెట్టుగా ఉన్నటువంటి జీఓ 117ను రద్దు చేసే మంత్రి లోకేష్ తన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. ఆర్థిక కార్యదర్శి ఎం.శివరాం ప్రసాద్, ఉపాధ్యాయ వాణి, జిల్లా నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.



సిఎం, డిప్యూటీ సిఎం ఫొటోలతో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది

సిఎం, డిప్యూటీ సిఎం ఫొటోలు ఏర్పాటు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని పెద్దఓరంపాడు సచివాలయంలో మంగళవారం జనసేన నాయకులు ఆలం రమేష్, పసుపులేటి రమణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఫొటోలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎంతో పాటు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు కూడా సముచిత స్థానం కల్పించాలని ఉద్దేశంతోనే ఆయన ఫొటో ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయం పట్ల జనసేన నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఆలం రమేష్, పసుపులేటి రమణ, చంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు. **రామాపురం:** రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడంతో రాచపల్లి గ్రామ సచివాలయంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఫొటోలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇక సువర్ణ పాలన సాగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలనను సిఎం చంద్రబాబు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆ గ్రామంలోని టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

19న కలకడ, చిన్నమండెం మండలాల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 19న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపిపి శ్రీదేవి రవికుమార్ అధ్యక్షతన జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు తమ తమ నివేదికలతో శుక్రవారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ఆయన కోరారు. **చిన్నమండెం :** ఈనెల 19న ఉదయం 11 గంటలకు ఎంపిపి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఎంపిడిఒ బి.రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, జడ్‌పిటిసి సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. అధికారులకు వారిప్రగతి నివేదికను 18న మధ్యాహ్నం రెండు గంటల లోపు కార్యాలయానికి సమమర్పించాలని కోరారు.

వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం వైద్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రముఖ వైద్యులు డాక్టర్ భవాని హాజరయ్యారు. దంత వ్యాధులు, స్త్రీ సమస్యలు, ఆహార అలవాట్లు, ఆరోగ్య చిట్కాల పట్ల విద్యార్థినిలకు డాక్టర్ అవగాహన కల్పించారు. సివిల్ సర్వీసెస్‌కు, పోటీ పరీక్షలు, చదువు పట్ల ఎలా ప్రిపేర్ కావాలి, ప్రిపరషన్ వంటి విషయాలపై శేఖర్ అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి తన మాటల గారడీతో విద్యార్థినిలకు క్రమశిక్షణ, తల్లి దండ్రుల పట్ల విధేయత గూర్చి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ విద్య, వైద్య, క్రమశిక్షణతో పాటు అనేక విషయాలు గురించి వివరించారు. శివపార్వతిదేవి విద్యాపరమైన విషయాలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్పరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం రాచవేటివారిపల్లె పంచాయతీలోని దిగువమాచిరెడ్డిగారిపల్లెలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సుబ్రమణ్యం (మధు), టిడిపి మండలాధ్యక్షులు పుర్రా వెంకటరమణ, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రం అప్పుల్లో కూరుకపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి దిశ నిర్దేశాలకు అనుగుణంగా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో గత15 ఏళ్లుగా అధికారంలో లేదని ప్రస్తుతం తిరిగి అది. కారంలోకి టిడిపి ప్రభుత్వం రావడం అదృష్టమని అన్నారు. నియోజక వర్గంలో ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడానికి ప్రయ త్నిస్తానని చెప్పారు. మదనపల్లె నుంచి నిమ్మనపల్లె వరకు డబ్బులు రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే చేపట్ట బోతున్నట్లు వివరించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిమ్మనపల్లి రోడ్డులో గుంతలను పోర్చడానికి అధికారులను ఆదేశించారు. మండలంలో నిరుపేద కుటుంబాలు వివాహాలు, శుభకార్యాలు చేసుకోవడానికి టిటిడి కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేయాలని టిడిపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటరమణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. టిటిడి అధికారులతో చర్చించి కల్యాణ మండపం ఏర్పాటు చేయిస్తామని అన్నారు. రాచవేటివారి పల్లె పంచాయతీలోని చెరువుల నీటి కాలువలను మరమ్మతులు చేయించాలని చెప్పారు. ప్రభుత్వ అధికారులు, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలు అందించాలని ఆదేశిం చారు. గొల్లపల్లి, గుండ్ల బురుజుకు చెందిన వైసిపి వర్గీయులు ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో తహశీల్దార్ బాలాజీరాజు, ఎంపిడిఒ షాలెట్, ఇఒపిఆర్‌డి చలపతిరావు, టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, రాజన్న, మేష రామకృష్ణ, శ్రీపతి, రమణ, శ్రీనివాసులు, చంద్రాయుడు, నాగరాజా పాల్గొన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

కుష్టు రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత



కలకడ: మాట్లాడుతున్న డాక్టర్ జవహర్‌బాబు

ప్రజాశక్తి-కలకడ

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి జవహర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు, వాలం టీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహి స్తారని అన్నారు. ఆశా కార్యకర్తలు టీమ్‌గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి కుష్టువ్యాధి ప్రారంభ దశలో లక్షణాలను ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలిస్తారని తెలిపారు. అనుమానితంగా ఉన్న వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసు కొన వస్తే వైద్యాధికారి నిర్ధారించి కుష్టువ్యాధికి సంబంధించిన మల్టీ డ్రగ్ థెరపీ మందులను ఉచితంగా అందజే స్తారని తెలిపారు. ప్రారంభ దశలో కుష్టువ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి చికిత్స ఇప్పించగలిగితే అంగవైకల్యాన్ని నివారిం చవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జయరామయ్య, ఎంపి హెచ్ఎస్ వెంకటేశ్వరరావు, పిహెచ్ఎన్ సుబ్బరత్న, ఎంఎల్ హెచ్‌పిలు అశ్వని, లావణ్య, రాజా సులోచన, ఆరోగ్య కార్యకర్తలు వాణి, శ్రీలక్ష్మి, బి.లక్ష్మి, వం లక్ష్మి, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు :** కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణం కోసం అందరం బాధ్యతగా కృషి చేద్దామని డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. మంగళవారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధిని గుర్తించే కార్యక్రమంలో బాగంగా సిబ్బందికి ఒకరోజు శిక్షణ, గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 18 నుండి ఆగస్టు 2 వరకు ఆశ కార్యకర్తల గృహదర్శనలో మైక్రో బాక్టీరియం లెప్రే క్రిమి ద్వారా సంక్రమించే స్పర్శ లేని మచ్చలుండే కుష్టు వ్యాధి గ్రస్తుల్ని గుర్తించడం జరుగుతుందని, సక్రమంగా చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి ఏ దశలోవున్నా బలమైన మందులతో కూడిన యండిటి చికిత్సా విధానంలో పూర్తిగా నయం చేయడం సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న హెల్త్‌ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు శ్రీను, కృష్ణయ్య, ఎఎన్ఎం, సిహెచ్ఒలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేగళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో...

మండలంలోని రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ వైద్య సిబ్బందికి కుష్టు వ్యాధి నివారణ, నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ తమ పిహెచ్‌సి పరిధిలో 10,305 కుటుంబాలు ఉన్నాయని, వాటిలో 37,050 మంది జనాభా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు 26 బృందాలు కూడా పనిచేయనున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో జగదంబ జగదంబ సిహెచ్ఒ కె. జయలక్ష్మి, పర్యవేక్షకులు ఆర్.చిన్నప్ప, ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశ కార్యకర్తలు, మగ వాలంటీర్లు పాల్గొన్నారు. **నందలూరు:** కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రభుత్వ వైద్యులు కార్తీక్ విశ్వనాథ్ పేర్కొన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాలకు, మగ వాలంటీర్లకు, ఎఎన్ఎంలకు, ఎంఎల్‌హెచ్‌పిలకు వైద్యాధికారి డాక్టర్ డి.కార్తీక్ విశ్వనాథ్ శిక్షణా కార్యక్రమము నిర్వహిం చారు. మండల ప్రజలు భాగస్వాములై మీ ఇంటి దగ్గరికి వచ్చిన ఆశ కార్యకర్తలు, వాలంటీర్లకు సహకరించి వారికి కుష్టు వ్యాధిగ్రస్తులను కనుగొన టలో తోడ్పడవలెనని మండల వైద్యాధికారి ప్రజలను కోరారు. కార్యక్రమంలో సిహెచ్ఒ వెంకటనారాయణ, సూపర్వైజర్ సునీల్ పాల్గొన్నారు.



పీలేరు : ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కంభవారిపల్లి

మలేరియా, డెంగీ వంటి విషజ్వరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్యారంపల్లి పిహెచ్‌సి సబ్ యూనిట్ అధికారి వైద్యులు డాక్టర్ ముజీబ్‌బాషా పేర్కొన్నారు. దోమల నివారణకు మంగళవారం పిహెచ్‌సి పరిధిలోని గ్యారంపల్లి హైవే రోడ్డు పక్కన ఉన్న నీటి గుంతల్లో, మఠంపల్లి పంచాయతీలోని కలికిరి వాండ్లపల్లిలో మురుగు నీరు నిల్వ ఉన్న చోట గంబుసియా చేపలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో దోమలు ఎక్కువ విజృంభిస్తాయని దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దోమ కాటు మలేరియా, డెంగీ వంటి విష జ్వరాల బారిన పడుతామని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, నీరు ఎక్కువ రోజులు నిల్వ లేకుండా నీటి తొట్టెలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. టైర్లు, టెంకాయ చిప్పలు, ఎయిర్ కూలర్‌లలో ఉండే నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని వాటిలో నీరు తొగించాలని చెప్పారు. ఇళ్ల చుట్టూ ఉండే పిచ్చి మొక్కలు, నీటి కుంటలను శుభ్రం చేసుకోవాలన్నారు. తలనొప్పి, జ్వరం, కడుపునొప్పి, చర్మంపై దద్దుర్లు, వాంతులు వంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, ఎఎన్ఎం శోభారాణి, ఆశా కార్యకర్తలు సుప్రియ, శ్రావణి పాల్గొన్నారు.



నీటి కుంటలో గంబూసియా చేపలు వదులు తున్న వైద్య సిబ్బంది

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యాన, వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులను సాధించవచ్చని మండల వ్యవసాయ శాఖాధికారి మురళీమోహన్, ఉద్యాన వన శాఖాధికారి ఈశ్వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రెడ్డివారిపల్లె, రాచవేటివారిపల్లె, బండ్లపై గ్రామాలలో వారు పర్యటిస్తూ రైతులు సాగు చేసిన వేరుశనగ, టమోటా తదితర వ్యవసాయ, ఉద్యానవన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగులో అధికారుల సూచనలను పాటిస్తూ, వారి ఆదేశాల మేరకు సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంబిస్తే అధిక దిగుబ డులను సాధించవచ్చని తెలిపారు. రైతులు భూసార పరీక్షలను చేయించు కోవడం వలన భూమి సారవంతాన్ని తెలుసుకొని, భూమికి అవసరమైన ఎరువులను అందించడం ద్వారా పంట అధిక దిగుబడిని సాధించి రైతులు లాభపడే అవకాశం మెండుగా ఉందని అన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వం కౌలు రైతు కార్డును అందిస్తున్నాదన్నారు. ఇందుకు కౌలు రైతులు వారు సాగు చేసే భూమికి సంబంధించిన పత్రాలను వ్యవసాయ అధికారులకు అందించి, సాగు చేసిన పంట వివరాలను తెలియజేస్తే, వీరికి గరిష్టంగా 11 నెలల కాల వ్యవధితో కౌలురైతు కార్డును అందించడం జరుగు తుందని తెలిపారు. ప్రభుత్వం రైతు లకు అందించే రాయితీలు, ప్రోత్సా హకాలు, పథకాలు, పంట నష్టాలు వంటి వి కౌలు రైతులకు అందుతాయని వివరించారు. దీనివలన భూ యజమానికి కూడా ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు.కార్యక్రమంలోరైతుల పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షణకు, త్యాగానికి ప్రతీక మొహర్రం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ధర్మ పరిక్షణకు, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని వైసిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ధర్మ పరిరక్షణ, శాంతియుత సమాజ స్థాపన కోసం మ్మహమ్మద్ ప్రవక్త మనువడు హజ్రత్ ఇమామ్ హుసేన్ చేసిన ప్రాణ త్యాగం మానవాళికి దివ్య సందేశాన్ని అందిస్తోందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన ఇమామ్ జీవితం వర్తమాన సమాజానికి ఆదర్శ ప్రాయమన్నారు. ముస్లిములు, హిందువులూ కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు ప్రజలమధ్య సఖ్యతను, ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. భగవంతుడి దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరజిల్లాలని, వర్షాలు సంవృద్ధిగా కురిసి పంట పొలాలుతో సశ్యశ్యామలంగా ఉండాలని, మత సామరస్యం వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి మోహర్రం శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-బి.కొత్తకోట : పెద్దతిప్పసముద్రం మండలం, తుమ్మరగుంట నందు ఈనెల 20 నుంచి 28 వరకు పీర్ల పండుగ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ పీర్ల పండుగలో భాగంగా 20న శనివారం సాయంత్రం పీర్ల పండుగ గుద్దిలి, 24న తుమ్మరకుంట, తుమ్మరకుంటవారిపల్లిలో పీర్ల ఊరేగింపు, 25న సామాడపల్లి, బొమ్మిరెడ్డిపల్లి, గజ్జలవారిపల్లి పీర్ల ఊరేగింపు, 26న బండమీదపల్లి (ఎగువ,దిగువ), బురదవారిపల్లి పీర్ల ఊరేగింపు, 27న రాత్రి 7 గంటల నుండి అన్నదాన కార్యక్రమం, 28న ఆదివారం పీర్ల జల్ది, 30న మంగళవారం మునాళ్ల శాస్త్రం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలంతా పాల్గొని పీర్ల పండుగను జయప్రదం చేయాలని కోరారు. **రామాపురం :** మొహరం పండగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో బండపల్లి, రాచపల్లి, హసనాపురం, దూదేకులపల్లి, కుమ్మరిపల్లి, గ్రామాలలో మొహరం పండగను యా గ్రామాల ప్రజలు, హిందూ-ముస్లింలు సోదరులు కలిసి ఘనంగా నిర్వహించుకుంటామని గ్రామస్తులు తెలిపారు. పీర్ల సావిడిలో ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల నుంచి భక్తిశ్రద్ధలతో ఉపవాసం దీక్ష నుండి పూజలు నిర్వహించారు. బుధవారం విశేషంగా పీర్ల పండగను జరుపుకొని సాయంత్రం పురవీధుల్లో పీర్లును ఊరేగింపుగా తీసుకొని నిమజ్జనం నిర్వహి స్తారని గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా పీర్ల ఊరేగింపు

తంబళ్లపల్లి : హిందూ-ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన మొహరం పండుగ (పీర్లు) పండుగను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు పీర్ల మాబు, ప్యారిజన్, పీర్లకు భక్తుల సమర్పించిన వస్త్రాలను పీర్లకు అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. పూజలు చేసి చక్కెర, బూంది ప్రసాదాలు పంచిపెట్టారు. మంగళవారం తెల్లవారి జామున పీర్లకు అగ్నిగుండ ప్రవేశం చేసి పీర్లను పురవీధుల్లో ఊరేగింపు చేశారు. భక్తులు యువత ఉత్సాహంతో కేరింతలు కోరుతూ సందడి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

అందరికీ అందుబాటులో ఉచిత ఇసుక : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ప్రజలందరికీ ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఇసుక పాలసీ అమలు కోసం జిల్లాలో ఉన్న చెయ్యేరు, బహుదా, మాండవ్య, తదితర నదులలో ఇసుక పాయింట్లను గుర్తించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక నిల్వాలపై కఠిన చర్యలు తీసుకొని ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గనులు, రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుక పాలసీ వల్ల భవన నిర్మాణ కార్మికులకు, ప్రభుత్వం నిర్మించే భవనాలకు, ఇళ్లకు మరియు ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, రాజంపేట ఆర్‌డిఒ మోహన్‌రావు, జిల్లా మైన్స్ శాఖ అధికారి రవి ప్రసాద్, డిపిఒ ధనలక్ష్మి, నీటి వనరుల శాఖ ఇఇ భరత్, ఆర్‌డిఒ భరత్ చవాన్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.



టిడిపి నేతలతో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

'చమర్తి'ని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణంలోని స్థానిక టిడిపి పార్లమెంటు క్యాంపు కార్యాలయంలో మంగళవారం రైల్వే కోడూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రాంతాలకు చెందిన టిడిపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్లమెంటుఅధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ అన్ని విధాలా కార్యకర్తలకు అండగా ఉంటానని, కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి దోహదపడుదామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర డైరెక్టర్ మైనారిటీ నాయకులకు గుల్జార్‌బాషా, ఒంటిమిట్ట సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య, టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి ప్రతాప్‌రాజు, మాజీ ఎంపిపి వెంకటేశ్వరరాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, ఓబులవారి పల్లె మాజీ జడ్‌పిటిసి రమణయ్య యాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నందలూరు



నరసయ్యను పరామర్శిస్తున్న సుగవాసి

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్త దేవగిరి సుబ్బ నరసయ్య కుటుంబాన్ని మంగళవారం రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం పరామర్శించారు. ఈనెల 5న నాగిరెడ్డిపల్లి పంచాయతీలోని ఎన్‌టిఆర్ నగర్‌లో నివాసం ఉండే దేవగరి సుబ్బ నరసయ్య కుటుంబం, వైసిపికి చెందిన వర్గీయుల మధ్య జరిగిన దాడిలో గాయపడ్డారని తెలిపారు. విషయం తెలుసుకున్న సుగవాసి బాధితుల ఇంటికి వెళ్లి, దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు తాను ఉన్నానని, అన్ని విషయాలను చూసుకుంటానని భరోసానిచ్చారు. ఆ ప్రాంతంలో నివాసం ఉండే కొందరు ముస్లిం మహిళలు ఇక్కడ నివసించేందుకు భయపడుతున్నామని, మా వీధిలో ఏర్పాటు చేసిన డైరీ ఫార్మ్ ను తక్షణమే అక్కడి నుంచి తొలగించి మరొకచోట ఏర్పాటు చేయించాల్సిందిగా సుగవాసిని అభ్యర్థించారు. మీకుతప్పకుండా మీకు సరైన న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

గ్రామ సచివాలయ స్టోర్‌రూమ్‌కు నిప్పు



కాలిపోయిన సామగ్రి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండల పరిధిలోని కొత్త ఇళ్ల గ్రామ పంచాయతీ సచివాలయ పరిధిలోని స్టోర్ రూంకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో గ్రామ పంచాయతీకి రూ.5 లక్షలు ఆస్తినష్టం సంభవించింది. మంగళ వారం జరిగిన అగ్ని ప్రమా దంతో గ్రామ పంచాయతీకి సంబందించిన పారిశుధ్య, నీటిసరఫరా, సచివాలయ సామగ్రి కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

క్రైం కార్నర్

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి-రామాపురం

అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని చిట్లూరు పంచాయతీ పాలనగారిపల్లి బ్రిడ్జి వద్ద వంకలో మంగళవారం అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్